నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 17 అక్టోబరు 2024 పేజీలు 8

### ఎగువ అహోబిలంలో

# ముగిసిన పవిత్రోత్సవాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రంలో వార్షిక పవిత్రోత్సవంలో భాగంగా ఎగువ అహోబిల క్షేత్రంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన మహా పూర్ణాహుతితో ముగిసాయి. శ్రీ అహోబిలేశ్వరులు యాగశాల నుండి గర్భాలయమునకు వేంచేసిన అనంతరం కుంభ ప్రోక్షణం కార్యక్రమం జరిగింది. దీంతో ఎగువ అహోబిలంలో పవిత్రోత్సవాలు ముగిసాయి. మిగతా 2లో


స్వామివార్లకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి


కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

- అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచన
- మండల కేంద్రాల్లో అధికారులు ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ఈరోజు, రేపు భారీవర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వర్షాలు వస్తున్న నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిన్నటి నుంచి వర్షం కురుస్తోందని, ఈ రోజు, రేపు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ రోజు అన్ని పాఠశాలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. వర్షం తక్కువగా ఉందని నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మండల స్పెషల్ ఆఫీసర్లు మండల కేంద్రాల్లో ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చినా ఎదుర్కొనేలా అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే అన్ని డివిజన్ కేంద్రాలకు ఎన్డీఆర్ఎఫ్ టీములను పంపించామని కలెక్టర్ తెలిపారు. అధిక వర్షాలు కురవడం వల్ల ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉంటుందని, అలాంటి ప్రాంతాలను తనిఖీ చేసి వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు బయటికి పంపాలన్నారు. పంచాయతీ మిగతా 2లో


తోడేండ్లపల్లెలో కూలిన మట్టి మిద్దె

- కూలిన మట్టి మిద్దె
- నేలరాలిన మహావృక్షం
- నీట మునిగిన పంట పొలాలు
- సర్వీస్ రోడ్లపై ఆరేసిన మొక్కజొన్నల పై పట్టలు కప్పుకున్న రైతన్నలు
- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి


గొడెగనూరు లో రహదారిపై పడిన మహావృక్షం

### అకాల వర్షం

# అపార నష్టం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారుఝామునుండి భారీ వర్షం కురుస్తూంది. దీంతో మండల వ్యాప్తంగా వందలాంది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. మండలంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, కంది, పత్తి,పూలతోటలు చేతికొచ్చిన మొక్కజొన్న పంట కూడా వర్షపు నీట మునిగాయి. దీంతో రైతులు మిగతా 2లో


నీట మునిగిన పంట పొలాలు

### 254 మంది పోలీసులకు

# సాధారణ బదిలీలు


జిల్లా ఎస్పీ బిందు మాధవ్

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్:** పోలీస్ శాఖలో పోలీస్ స్టేషన్ల పటిష్టత కోసం ఐదు సంవత్సరాలుగా ఒకే పోలీస్ స్టేషన్లో నిర్విరామంగాబాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులను బదిలీలు చేసినట్లు బుధవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా 2లో

### రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాకు

# ప్రత్యేక గుర్తింపు తేవాలి

- ఏటా 15 శాతం అభివృద్ధి రేటుతో ప్రణాళికలు
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి


2లో
ఓరియేంటేషన్ కార్యక్రమ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

### వైభవంగా ముగిసిన

# దేవరగట్టు ఉత్సవాలు

- నెరణికి గ్రామానికి చేరిన స్వామి వారి విగ్రహామూర్తులు
- గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం

**హొళగుంద,మేజర్న్యూస్ః** హొళగుంద మండలంలో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల పరధిలోని దేవరగట్టు కొండ గుహలో వెలసిన మాళమల్లేశ్వరస్వామి ఉత్సవాలు వైభంగా ముగిశాయి. ఈ నెల 7వ తేది కంకణధారణతో ప్రారంభమైన దేవరగట్టు విజయదశమి ఉత్సవాలు బుధవారం స్వామి వారి విగ్రహామూర్తులు,పల్లకి నెరణికి గ్రామానికి చేరడంతో ఉత్సవాలు ముగిశాయి. మిగతా 2లో


స్వామి వారి విగ్రహామూర్తులు

సూర్య

గురువారం | 17 అక్టోబరు 2024

# అకాల వర్షం - అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి)



అతులాకుతమయ్యారు.మండలంలోని తోడేండ్లపల్లె గ్రామంలో శ్రీరాములుకు చెందిన మట్టి మిద్దె ఒక్కసారిగా కూలింది.ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.ఈ సంఘటనలో ఇంటిలోని గృహోపకరణాలు ద్వంసం అయ్యాయి.అలాగే గొడెగనూరు,తదితర గ్రామాల్లో కూడా మట్టి మిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గొడెగనూరులో రహదారి పై మహావృక్షం నేలకొరిగి రాకపోకలకు అంతరాయం కలిగింది.ఈ వర్షాలతో మండలం లోని వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎడతెరపలేని వర్షాలతో చేతికొచ్చిన మొక్కజొన్న పంటను పోషణ రైతులు రోడ్లపై ఆరబెట్టుకోవడానికి వసతులు లేక అష్టకష్టాలవుతున్నారు. దీంతో మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదు, వ్యాపారస్తులు వచ్చిన తడిచినాయని కొనుగోలు చేయకుండా తక్కువ రేట్లకు తీసుకోవాలని చూస్తున్నారన్నారు. అరిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల కోరుతున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీల ద్వారా గ్రామాల్లో కాలువలను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కాలువలు సరిగ్గా ఉండకపోవడం వల్ల వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుందని, అలా జరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుంకేసుల, కేసీ కెనాల్ బండ్స్, వేదవతి నది, పెద్ద పెద్ద వాగులకు గండ్లు పడకుండా సిమెంటు, ఇసుకను సిద్ధంగా ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జల వనరుల శాఖ ఎస్ఈని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటిమట్టం, క్యాచ్మెంట్ ఏరియాల్లో వర్షపాతం, ఎంత నీరు వస్తే ప్రమాదం ఉంటుంది అన్న వివరాలతో తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. వ్యవసాయానికి సంబంధించి ఇది పంటకోత సమయం కాబట్టి రైతులు పంటలు నష్టపోకుండా అప్రమత్తం చేయాలని కలెక్టర్ వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఆయా రెవెన్యూ డివిజన్ల పరిధిలోని నదులు, వాగులు,వంకలు ఉన్న ప్రదేశాలను విజిట్ చేయాలని సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ 16వ తేదీన మోడరేట్ వర్షపాతం ఉందని, 17వ తేదిన 10 మండలాల్లో సుమారుగా 40ఎంఎం ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. కర్నూలు మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని డ్రెయిన్స్ లో ప్లాస్టిక్,తదితర వ్యర్థ పదార్థాలను డీసిల్టింగ్ ద్వారా క్లీన్ చేయడం జరిగిందన్నారు. జెసిబిలు, ట్రక్కులు సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద పెద్ద చెట్లు పడిపోతే వాటిని తొలగించడానికి తగిన యంత్రాలను సిద్ధంగా ఉంచుకున్నామని వివరించారు. ఇదే విధంగా ఎమ్మిగనూరు, ఆదోని మున్సిపల్ పరిధిలో కూడా కమీషనర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్‌రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ అధికారి అనుపమ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు ఆర్డీవోలు, మున్సిపల్ శాఖ కమిషనర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తేవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047లో భాగంగా నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకుని రావాలన్న నిర్దిష్ట లక్ష్యంతో అధికారులు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్థూల దేశీయోత్పత్తి, ఆదాయవృద్ధి రేట్లపై జిల్లా అధికారులకు నిర్వహించిన ఓరియేంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రతి ఏడాది 15శాతం అభివృద్ధి రేట్ లక్ష్యంతో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని శాఖలు తమ వృద్ధిరేటును ప్రతిఏటా 15శాతం పెంచుకుంటూ నిర్థిష్ట ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు స్థానం తీసుకుని వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వృద్ధిరేటు సాధించేందుకు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగాలతో పాటు విద్య, వైద్యం, ఇరిగేషన్ తదితర అన్ని రంగాలలో అభివృద్ధి నివేదికలు తయారు చేసే విధానం పై నిపుణులైన మాస్టర్లచే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు. ఈశిక్షణా కార్యక్రమం అన్ని శాఖలకు సంబంధించి ఆదాయ, వృద్ధిరేట్లను గణించి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. తద్వారా గ్రామ, మం డల, జిల్లాస్థాయి ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి రేటును పెంచు కుంటూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలన్నారు. స్థూల దేశీయోత్పత్తి, ఆదాయ వృద్ధిరేట్లపై నంద్యాల మోడల్ స్కూల్ లెక్చరర్ మల్లికార్జునప్ప, బేతంచెర్ల మోడల్ స్కూల్ లెక్చరర్ మరి యాదాసులు స్పష్టమైన రీతిలో జిల్లా అధికారులకు అవగాహన కల్పిం చారు. ఈశిక్షణలో అన్నిశాఖల జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలతో పొంగి పొర్లిన వాగులు



బుచ్చెమ్మ కుంట వద్ద పొంగి ప్రవహిస్తున్న దృశ్యం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా తుఫాన్ వల్ల అధిక వర్షాలు కురుస్తుండటంతో కోవెలకుంట్ల మండలంలోని పలు గ్రామాల్లో వంకలు, వాగులు పొంగి ప్రవహించాయి. వల్లంపాడు, లింగాల మధ్య కుందూ పొంగి పెద్ద వంక పొర్లి ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే కంపమల్ల గ్రామం వద్ద నడిరోడ్డుపై వాగు పొంగి ప్రవహించడంతో రోడ్ల మీద ప్రయాణీకులు ప్రయాణించేందుకు ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి చెందిన బుచ్చెమ్మకుంట వాగు పొంగి ప్రవహించడంతో గ్రామానికి వెళ్ళే ప్రజలు వాహనదారులు అవస్థలు పడ్డారు. ఇదే పరిస్థితి పలు గ్రామాలలో వంకలు, వాగులు ప్రవహించడంతో భీమునిపాడు వద్ద కుందర వాగు, పెద్దవంక, తదితర వాగుల క్రింద పంట పొలాలలో నీళ్ళు చేరి పంటలకు తీవ్ర నష్టం వచ్చింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోవెలకుంట్లలోని బస్టాండ్ ఆవరణం పూర్తిగా జలమయం కావడంతో ప్రయాణీకులు బస్టాండ్‌కు వెళ్ళేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా బుధవారంనాడు నందవరం, నందివర్గం, పలుకూరు, రామకృష్ణాపురం, గోవిందిన్నె తదితర గ్రామాలలో అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టి భూమి పూజలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు టీడీపీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న దృశ్యం

## ఎగువ అహోబిలంలో ముగిసిన పవిత్రోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

**దిగువలో ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు :** దిగువ అహోబిలంలో బుధవారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అనుజ్ఞ విశ్వక్సేనారాధన, మృత్సంగ్రహణము, యాగశాల ప్రవేశం కార్యక్రమాలు జరిగాయి. సోమకుంభ స్థాపనం అంకురార్పణం, ఆదివాస హోమం కార్యక్రమాలు జరిగాయి.

## 254 మంది పోలీసులకు సాధారణ బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 254 మంది ఏఎస్‌ఐలను, హెడ్ కానిస్టేబుళ్లను, కానిస్టేబుల్‌లను బుధవారం బదిలీ చేశారు. వీరిలో 36మంది ఏఎస్ఐలు,86మంది హెడ్‌కానిస్టేబుళ్ళు,132 మంది కానిస్టేబుళ్లను బదిలీలు చేసినట్లు సమాచారం. బదిలీ అయిన పోలీసులు వెంటనే తమను బదిలీ చేసిన స్టేషన్లో హాజరై బాధ్యతలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

## వైభవంగా ముగిసిన దేవరగట్టు ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

దింతో గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది.గ్రామానికి స్వామి వారి విగ్రహామూర్తులు, పల్లకి రాగానే గ్రామంలోని చిన్న పిల్లల నుండి పెద్దల దాగ కర్రలను పట్టకుని డప్పులతో మేళాతాళాలతో చిందులు వేశారు.ఇంటిల్లిపాదిగా తిపితిండిపదర్థాలను చేసుకుని స్వామి వారికి నైవేధ్యం సర్పంచి ధైవదర్శనం చేసుకున్నారు.గ్రామం,గ్రామ ప్రజలు ఎల్లావేళాల సుఖశాంతులుతో ఆరోగ్యంగా ఉండేలా దీవించాలని మాళమల్లేశ్వరస్వామిని వేడుకున్నారు.విజయదశమి ఉత్సవాల్లో భాగంగా దేవరగట్టులో 12వ తేదిన జరిగిన కర్రల ఉత్సవం బన్నీ ప్రధాన గట్టం,తరవాత రథోత్సవం,గొరవయ్యల నృత్యాలు,ఇనుప గొలుసు త్రెంచుట,కంకణ విసర్జన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.దింతో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామస్తులు,కమిటి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఉత్సావాల్లో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య,ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్,ఎస్ఐ బాల నరసింహులు,పోలీసు సిబ్బంది బంధోబస్తును నిర్వహించారు. ఉత్సవాలకు రెవిన్యూ,వైద్యా,పంచాయితీ కార్యదర్శులు,ఇంజినీయర్లు ఇతర శాఖాధికారులు హజరైయ్యారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ



పనులను ప్రారంభించిన దృశ్యం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** గ్రామాలను అభివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ నిర్వహి స్తున్నట్లు ఎంపీడీఓ మంజులవాణి అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలపాడు, తోడేండ్లపల్లె, చక్రవర్తులపల్లె గ్రామాల్లో రూ.58 లక్షల ఉపాధి నిధులతో చేపట్టనున్న సిమెంటు రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణపనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయితీ కారదర్సులు వెంకటేశ్వర్లు,ప్రదీప్ ,టిడిపి నాయకులు ఇండ్ల లక్ష్మిరెడ్డి,రమణారెడ్డి, నరసిం హారెడ్డి,హుసేన్ రెడ్డి, సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటరమణ,శేషారెడ్డి,అంకాల్‌రెడ్డి,సచివాలయాల సిబ్బంది, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి



వక్కిలేరు వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** వాతా వరణ శాఖల హెచ్చరికలతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ మంజులవాణి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కలుగోట్లపల్లె గ్రామ సమీపంలోని వక్కిలేరు,భవనాసి వాగులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు పడుతుండంతో వాగులు,వంకలు ఉధృత్తంగా ప్రవహిస్తున్నాయని కాబట్టి ఎవరు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లొద్దన్నారు.అలాగే పాత మట్టి మిద్దెలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ విషయమై గ్రామాలలో దండోరా వేయించాలని కార్యదర్శులను ఆదేశించారు.కార్యక్రమం లో పంచాయితీ కారదర్సులు వెంకటేశ్వర్లు,ఫైరోజ్ లు పాల్గొన్నారు.

## రైతులు పంటకు సూక్ష్మపోషకాలను అందించాలి

– జిల్లా వ్యవసాయ అధికారి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**

రైతులు పంటకు సూక్ష్మ పోషకాలను అందించి అధిక దిగుబడి పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలోని పొల్లాలను ఆయన సందర్శించి రైతులు వాడాల్సిన ఎరువులు, పురుగుల మందులను, సూక్ష్మ పోషకాల అవశ్యకత గురించి రైతులకు వివరించారు. తుఫాన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి, పంట మార్పిడి వలన జరిగే లాభాల గురించి రైతులకు వివరించారు. మండల పరిధిలోని సుంకేశ్వరి, మాలపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీధర్‌రెడ్డి, ఏఓ జీరా గణేష్, వీఏఏలు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే
# రాష్ట్రం అభివృద్ధి

**గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు టీడీపీ పాలనలో వేసినవే**

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు అని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. బుధవారం ఆలూరు మండలంలోని హులేబీడులో, తుంబల బీడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా హులేబీడులో,తుంబల బీడు గ్రామాల్లో మండల కన్వీనర్ అశోక్ యాదవ్ అధ్వర్యంలో సిసి రోడ్లకు,డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి మరచి ఇంట్లో కూర్చొని బటన్ నొక్కిన జగన్ ఇప్పుడు ఎక్కడ బటన్ నొక్కుతారన్నారు. కేవలం ప్రజలకు డబ్బులు ఇస్తానని


సిసి రోడ్లకు భూమి పూజ చేస్తున్న టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్

చెబుతూ గ్రామాలలో రోడ్లు నిర్వీర్యం చేశారని గత టీడీపీ ప్రభుత్వం హయాంలో వేసిన సిసి రోడ్లు తప్ప వైసీపీ హయాంలో ఒక్క సిసి రోడ్డు కూడా లేదన్నారు. ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పినా ఇంకా అబద్దాలు ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి రమేష్, సర్పంచ్ రామాంజనేయులు, టీడీపీ నాయకులు కేషన్న, కుపేంద్ర, రాము యాదవ్, రామకృష్ణ, అంజి పాల్గొన్నారు.

# దేగులహాల్‌లో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

**ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి**


వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే విరుపాక్షి

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** చిప్పగిరి మండల పరిధిలోని దేగుల హాల్ గ్రామంలో వాల్మీకి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం దేగులహాల్ గ్రామంలో వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించారని అటవంటి గొప్ప వ్యక్తిని స్మరించుకుంటూ వారి గుర్తుగా వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించామని అన్నారు. వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మారయ్య,మల్లికార్జున, లాలు స్వామి, లింగన్న, నీలకంఠ,నాగేంద్ర, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం : రఘునాథ్‌రెడ్డి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యమని టీడీపీ నాయకులు ఎన్. రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రాలయం లోని సూగూరు, చట్నేహళ్లి, సింగరాజన హళ్ళి, పి.తాండ గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీకి కేటాయించిన నిధులు రూ.13వేల కోట్లను దారి మళ్లించిందన్నారు. ఆ ప్రభుత్వంలో సర్పంచులకు అవమానం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు. నాలుగు గ్రామాల్లో రూ.40లక్షలతో నిర్మించనున్న


భూమి పూజ చేస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

సిమెంట్ సీసీరోడ్లకు భూమి పూజ చేశారు. ఆయనకు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సూగూరు గ్రామంలో నాల్గవ అంగన్‌వాడి సెంటర్ వద్ద వర్షం వస్తే నీరు నిలిచిపోతుందని, ఆ నీటి సమస్యను పరిష్కరించాలని అంగన్ వాడి కార్యకర్త ఆయన దృష్టికి తీసుకురావడంతో అక్కడ గరుసు వేసి నీరు నిల్వకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఇబ్రాయిల్, నాగరాజు, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, నాగేష్, శంకర్‌నాయక్, రామకృష్ణ, హనుమంతు, ఎంపిడిఓ శోభారాణి, ఏపిఓ తిమ్మారెడ్డి, పంచాయతీ రాజ్ ఎఈ మల్లయ్య పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్టు కేంద్రాల్లో
# వానపాముల విడుదల


వర్మీ కంపోస్టు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇఓ. ప్రకాశ్ నాయుడు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల లోని వర్మీ కంపోస్టు కేంద్రాల్లో బుధవారం ఇఓ. ప్రకాశ్ నాయుడు ఆధ్వర్యంలో వాన పాము లను వదిలారు. ఇఓ ప్రకాశ్ నాయుడు మాట్లాడుతూ చెత్త కేంద్రా ల్లో వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేసేందుకు ఎంతో ఉప యోగపడుతున్నా యని, వీటి వల్ల చెత్త వృధా కాకుండా వర్మీ కంపోస్టు ఎరువులు తయారీకి ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, స్వచ్ఛభారత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని
# సెలవు దినంగా ప్రకటించాలి



**ఆదోని, మేజర్‌న్యూస్:** వాల్మీకి జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, గత 70 సంవత్సరాల నుంచి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎన్ని ప్రభుత్వాలు మారినా, మా వాల్మీకి మహర్షి పండుగను సెలవు దినంగా ప్రకటించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ఆదేశాలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

# జొన్న పంటకు గడ్డి మందు కొట్టిన దుండగులు

**ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్న జొన్న పంట**


ఎండిపోతున్న జొన్న పంటను చూపుతున్న మహిళా రైతు ఈరమ్మ

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండల పరిధిలోని మనేకుర్తి గ్రామానికి చెందిన అగ్రహారం ఈరమ్మ కు చెందిన 9.82 ఎకరాల పొలంలో జొన్న పంట సాగు చేసింది.అయితే మంగళవారం పొలానికి వెళ్లి చూడగా జొన్న పంట ఎండిపోయే స్థితికి చేరింది.తన పొలానికి గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు కొట్టరని అందుకే ఇంత పెద్ద ఎత్తున వర్షాలు వస్తున్న పంట తెల్లగా మారిందని తన కొడుకులు రమేష్,సతీష్ లు పొలం భాగం పంచి ఇవ్వలేదనే అక్కసుతో పొలంలో పైరు పండకుండా ఇలా చేశారేమో అని అనుమానం వ్యక్తం చేసింది. ఆలూరు పోలీసులు కు తన బాధను వెళ్లబుచ్చి ఫిర్యాదు చేసింది.పోలీసు లు విచారణ చేస్తామన్నారు.

# క్రైమ్ స్పాట్

## మృతదేహం లభ్యం



**పాణ్యం, మేజర్ న్యూస్:** మూడు రోజుల క్రింద ఎస్ ఆర్ బి సి కాలువ లో ప్రమాదవశాత్తు పడిన వెన్నెల మృతదేహం లభించినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. పాణ్యం ఎస్సార్ బీసీ కాలువ లో అక్టోబర్ 13వ తేదీ న చనుగొండ్ల గ్రామం గూడూరు మండలం కి చెందిన వెన్నెల ప్రమాద వశత్తు ఎస్ ఆర్ బి సి కాలువ నందు పడిపోయినది. మూడు రోజులు పోలీసులు, బంధువులు, రెవిన్యూ సిబ్బంది వెతికి బుధవారం బనగానపల్లె నందు గల రవ్వలకొండ నందు గల ఎస్ ఆర్ బి సి కాలువలో ఆమె మృత దేహం గుర్తించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కావున ఎస్ ఆర్ బి సి కాలువ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరైనా ఈతకు వెల్లకూడదని పాణ్యం పోలీస్ వారు హెచ్చరించారు.

## గుండెపోటుతో టీడిపి కార్యకర్త మృతి


మృతుడు సుందర్రాజు (ఫైల్‌ఫోటో)

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన మల్లేపోగు సుందరరాజు (38) బుధవారం గుండెపోటుతో మరణించారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు బుధవారం తెల్లవారు జామున గుండెలో నలతగా వుందని చెప్పగా వుటావుటిన కర్నూల్ ప్రభుత్వ వైద్యాలకు తరలించి చికిత్స అందించగా కోలుకోలేక మృతి చెందడంజరిగింది. మృతునికి భార్య ముగ్గురు కుమారులు కలరు. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామ టిడిపి నాయకులు శంకర్‌బాబురెడ్డి, రఘునాథ్ రెడ్డి, పార్థివ దేహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. దహన సంస్కారాలు తమ వంతు సాయం రూ.5000 మృతుని కుటుంబానికి అందివ్వడం జరిగింది.

## భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మద్యం తాగేందుకు తనకు డబ్బులు ఇవ్వలేదని కట్టుకున్న భార్య కృష్ణవేణి(27)ని హత్య చేసిన భర్త పక్కీరప్పను అరెస్టు చేసినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. ఆయన అందించిన సమాచారం మేరకు గత మూడు రోజుల క్రితం దసర కరిపండుగ రోజు మద్యం తాగేందుకు భర్త పక్కీరప్ప భార్య కృష్ణవేణిని డబ్బులు ఇవ్వాలని


పక్కీరప్పను అరెస్టు చేసిన పోలీసులు

అడుగగా ఇవ్వక పోవడంతో ఆ గ్రహించిన భర్త పక్కీరప్ప భార్య తలను రాతి కొట్టి హత్య చేశారు. దీంతో మృతురాలి తండ్రి భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన దర్యాప్తు చేస్తుంగా బుధవారం సాయంత్రం కులుమాల, చిన్నమరివీడు గ్రామాల మధ్య ఉన్న నల్లపోచమ్మ గుడి దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి ని విచారించగా ఆయన పక్కీరప్ప అని తెలియడం తో పోలీసులు అరెస్టు చేసి ముద్దాయిని రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## తెలుగుగంగ కాల్వలో యువకుడు గల్లంతు


తెలుగుగంగ కాల్వలో గల్లంతైన యువకుడు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాల్వలో 19 సంవత్సరాల మాఘం గౌతమ్ అనే యువకుడు గల్లంతైనట్లు ఎస్సై రామమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు చెంచులక్ష్మీ గూడెం సమీపంలోని బర్రెల బ్రిడ్జి వద్ద గొర్రెలను మోపుకుంటూ తెలుగుగంగ కాల్వలో ప్రమాదవశాత్తు పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడని తెలిపారు. వీరిది చాపిరేవుల స్వగ్రామం కాగా, గౌతమ్ తండ్రి పుల్లయ్య కర్నూలులో లాయర్‌గా చేస్తూ కరోనా సమయంలో మృతి చెందాడని, తల్లి మౌనిక జీవనోపాధి కోసం మహానందిలోని ఈశ్వర్‌నగర్ కాలనీకి వచ్చారన్నారు. పుట్టింటి వద్ద జీవనం సాగిస్తున్న ఆమెకు ఇద్దరు సంతానం కాగా, పెద్దకుమారుడు మాఘం గౌతమ్ నీటిలో కొట్టుకుపోయాడన్నారు. ఆచూకి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు లో వెలసిన చౌడేశ్వరి దేవి అమ్మవారికి పాణ్యంమాజీ ఎమ్మెల్యే కాటసాని సతీమణి ఉమామహేశ్వ రమ్మ, మాజీ కె డి సి సి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి,లు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం నుంచి చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు అమ్మవారి ఉత్సవాలకు ఆహ్వానించగా కాటసాని ఉమామహేశ్వరమ్మ మాజీ కే డి సి సి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరిలు హాజరై అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి విశేష పూజలు అర్చనలు నిర్వహించారు,ఆలయ అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రంగనాథ్ గౌడ్, గ్రామంలోని వైసీపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి శంకర్ రెడ్డి పలువురు వైసిపి నాయకులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు

### ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన

## ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపిఎస్ఎస్‌డిసిఎల్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపిఎస్ఎస్‌డిసిఎల్‌కు ప్రభుత్వం నుండి రావల్సిన నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే సిఎం నారా చంద్రబాబునాయుడు నంద్యాల జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమించిన పయ్యావుల కేశవ్‌ను ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్యం లోపించకుండా పకడ్బందీ చర్యలు



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం లోపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. బుధవారం కృష్ణానగర్‌లోని పలు వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. డెక్కన్‌బిర్యానీ సెంటర్ సమీపంలో కల్వర్టు సామర్థ్యం తక్కువగా ఉండటంతో మురుగునీరు పక్కనున్న ఇళలలోకి వస్తున్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మురుగుకాలువల్లో ప్రవాహానికి చెత్తాచెదారం ఆటంకం లేకుండా చూడాలని, రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దండులక్ష్మికాంతరెడ్డి, పారిశుధ్య తనిఖీ దారుడు రవి పాల్గొన్నారు.

### భారీ వర్షాలపై అధికారులు ముందస్తుగా

## అప్రమత్తంగా ఉండాలి

### – సబ్ కలెక్టర్ పలు ప్రాంతాల్లో పర్యటన

**ఆదోని, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ద్వారా బారీ వర్షాల వలన హెచ్చరికల నేపథ్యంలో డివిజన్లోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్ మౌర్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస్‌భవన్, మెయిన్ మార్కెట్ రోడ్డు, కిలిచిన్‌పేట, రాజరాజేశ్వరి నగర్, మార్కెట్‌యార్డులోని పలు ప్రాంతాలను మున్సిపల్ కమీషనర్ కృష్ణ, తహశీల్దార్ శివరాముడు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వలన కాల్వలు, నీటి వనరుల వద్ద చిన్న చిన్న గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఏలాంటి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రాంతాల్లో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్

# వివాహ వేడుకలకు ప్రముఖులు హాజరు...





**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పెద్ద హనుమంతయ్య మనవడు, టిడిపి సీనియర్ నాయకులు ఎం.సుబ్బరాయుడి తనయుడు డాక్టర్ ఎం.లోహిత్‌చౌదరి, డాక్టర్ కె.శ్రీవైష్ణవి వివాహ వేడుకలు కర్నూలు నగరంలోని మాంజిసోరి స్కూల్ వాస్తవ్యులు డాక్టర్ కమ్మ మాధవిలత, డాక్టర్ కమ్మ కృష్ణమోహన్‌ల కనిష్ట పుత్రికలతో మాంటిసోరి వలంపస్ స్కూల్ పంచలింగాల నందు బుధవారం వివాహ వేడుకలు మేళతాళాలతో, మంగళ వాయిద్యాల నడుమ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులు, ప్రముఖులు, కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్నత స్థాయి అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి సిఎం కేఈ.కృష్ణ మూర్తి దంపతులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కేఈ.ప్రభాకర్, వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్వీ.మోహన్‌రెడ్డి, ఎస్.విజయమనోహరి, పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ టిడిపి నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్, బోయినపల్లి కాంతరెడ్డి, టి.బలరాంగౌడ్, పత్తికొండ నియోజకవర్గం నుండి, వెల్దుర్తి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గ్రామాలకు మంచి రోజులు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మంచి రోజులు వచ్చాయని టిడిపి మండల నాయకులు పాలకొల్లు సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతలపల్లె గ్రామంలోఅధికారులు సర్పంచ్ వెంకటరమణ ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు ,పాలకొలను గ్రామంలో టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి, అధికారులతో కలిసి ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు,కన్నమడకల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఖాసిం అధికారులు నాయకులతో కలిసి పది లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు





డ్రైనేజీలకు భూమి పూజ చేశారు తిప్పాయపల్లె లో నాయకులు సుధాకర్ రెడ్డి అధికారులు ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రభుత్వ పథకాల అమలు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం నడిపిస్తుందని, ఇంకా గ్రామాల్లో సమస్యలను గుర్తించి తీర్మానాలు చేసి పంపిస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సుబ్బరాయుడు , పంచాయతీరాజ్ ఏఈ సురేంద్ర నాథ్ రెడ్డి, ఏపీవో కుమార్ సాయి నాథ్, పంచాయతీ సెక్రటరీలు, రవికుమార్, శ్రీలత, గ్రేడ్ 5 పంచాయతి కార్యదర్శి చంద్ర శేఖర్, టిడిపి నాయకులు సుధాకరయ్యా, వెంకటేశ్వర్లు, గ్రామాల్లోని టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం

## తనిఖీ

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలం గార్గేయపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆహార నాణ్యతను పరిశీలించారు. వసతి గృహం రికార్డులను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

# పట్టణంలో అక్రమ కట్టడాలు తొలగింపు

### – మున్సిపల్ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు
### – మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు



ఆక్రమణలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రధాన రహదారుల వెంట మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని దుఖాణాల వద్ద నిర్మాణాలు చేపట్టిన వాటిని తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు చేపట్టారు. బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని రేకుల షెడ్లు, మెట్లు, కట్ట డాలు, షాపులను ఏర్పాటు చేసుకున్న వాటిని జెసిబిఓ సహాయంతో తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహ దారులు, కూడళ్ళలో ఇష్టానుసారంగా మున్సిపల్‌కు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకొని దుఖాణదారులు నిర్మాణాలు చేసుకోవడం జరిగిందన్నారు. దీని వల్ల రోడ్లు కుంచించుకపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో ప్రజలతో పాటు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రోడ్డును వెడల్పు చేసే పనులను చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొన్న దుఖాణ దారులకు, ఇతర వ్యాపారులకు ఆక్రమించుకున్న స్థలాన్ని ఖాలీ చేయాల్సిందిగా ముందస్తుగానే నోటీలు ఇవ్వడం జరిగిందన్నారు. క్రమణ స్పందించకపోవడంతో మున్సిపల్ సిబ్బంది, జె సిబితో రంగంలోకి దిగి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆక్రమణల తొలగింపు వ్యాపారులు, దుఖాణ దారులు సహకరించారని, ఆక్రమణ తొలగింపుపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

సూర్య



## చౌడేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన
# ఎమ్మెల్యే దంపతులు



ఓర్వకల్లు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఓర్వకల్లు గ్రామంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారికీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, దంపతులుపట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలుచేసినిర్వహించారు. బుధవారం నుంచి ప్రారంభమైన చౌడేశ్వరి దేవి ఉత్సవాలకు ఓర్వకల్లు గ్రామ టిడిపి నాయకులు ఎమ్మెల్యేను ఆహ్వానించగా ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ గౌరు వెంకట్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,లు హాజరయ్యారు,



ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో అర్చకులు వారికి స్వాగతం పలికి సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు , అమ్మవారి ఉత్సవాలను



ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డి సుబ్బరాయుడు టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి రాంభూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అల్ల బాబు,ఏసేపు,భక్తులుతదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### - సర్పంచ్ రాముల విజయ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వంతోనే గ్రామాలలో అభివృద్ధి పనులు సాధ్యమని ఎద్దులదొడ్డి సర్పంచ్ రాముల విజయ్, టీడీపీ సీనియర్ నాయకుడు తిరుపాల్‌నాయుడు, టీడీపీ నాయకులు గంగసాని మోహన్, శ్రీరాములు అన్నారు. బుధవారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పైచింతలకొండ, దిగువచింతలకొండ, ఎద్దులదొడ్డి గ్రామాల్లో రూ.30లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రూ.10లక్షలతో సిమెంట్‌రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామాలలో అభివృధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో



భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఏపీడీ పక్కీరప్ప, ఏపీవో శ్యామ్‌సుందర్, టీఏలు రామక్రిష్ణ, ఎంకప్ప, పంచాయతీ కార్యదర్శి గీత, వీఆర్‌వో తిమ్మయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పులిశేఖర్, హెల్త్ కార్యదర్శి దీప, టీడీపీ నాయకులు పెండేకల్లు చాంద్‌బాషా, మామిళ్లకుంట ఎడవెలి తిమ్మప్ప, ఎఫ్‌ఏలు రవికుమార్, మల్లన్న పాల్గొన్నారు.

## సిపిఐ పరీక్షల్లో మహనంది ఎజి కళాశాలకు
# మొదటి ర్యాంక్



39వ ర్యాంక్ సాధించిన రవిచంద్ర

**మహనంది, మేజర్‌న్యూస్ :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పోటీ పరీక్షల్లో ఐటీవల వెలువరించిన ఫలితాల్లో మహనంది కళాశాలకు మొదటి ర్యాంక్‌తోపాటు మూడు ర్యాంక్‌లు వచ్చినట్లు అసోసియేట్ డీన్ డా.జయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షల్లో లక్ష్మీ భార్గవికి మొదటి స్థానం రాగా, 39వ ర్యాంక్



76వ ర్యాంక్ సాధించిన మధుకుమార్

రవిచంద్రకు, 76వ ర్యాంక్ మధుకుమార్‌కు రావడం జరిగిందన్నారు. వీరికి మొదటి ర్యాంక్ విద్యార్థికి వరంగల్‌లో, 39వ ర్యాంక్ విద్యార్థికి వరంగల్‌లో, 76వ ర్యాంక్ విద్యార్థి మధుకుమార్ కు గుంటూరులో పోస్టింగ్ రావడం జరిగిందన్నారు. వీరిని బోధనా, బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ విజయం సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారని అభినందించారు. వీరందరూ 2018 - 2022 బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులని తెలిపారు.



మొదటి ర్యాంక్ సాధించిన లక్ష్మీ భార్గవి

## పారామెడికల్ కోర్సులకు
# దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** డిప్లొమా ఇన్ పారామెడికల్ కోర్సులకు ఇంటర్ అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నంద్యాల వైద్యకళాశాల ప్రిన్సిపల్ జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీ చదివిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వగా, తదుపరి ప్రాధాన్యత మిగిలిన గ్రూపులకు ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 22వ తేదీ సాయంత్రం 5గంటల లోపు నంద్యాల వైద్యకళాశాలలో రూ.100లు చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు పూర్తిగా లేకపోతే వారి దరఖాస్తులను తిరస్కరించబడతాయన్నారు. పోస్టు ద్వారా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు అని తెలిపారు. కౌన్సిలింగ్ ఈనెల 25వ తేదీ ఉంటుందన్నారు.

# గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

### - శింగవరం సర్పంచ్ శూల రాణి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** శింగవరం గ్రామంలో 10 లక్షల రూపాయలతో అభివృధి పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ శూల రాణి తెలిపారు.పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ రాణి, భర్త సుబ్బయ్య టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ,సీసీ రోడ్ల సమస్యలు లేకుండా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహాయంతో ఉపాధి హామీ పథకం నిధులలో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రధాన రహదారి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దస్తగిరి, ఈఓఆర్డి రామక్రిష్ణ వేణి, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,



శింగవరం లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

సచివాలయ సిబ్బంది,విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది జ్యోతి,హుస్సైనమ్మ,ఉపాధి ఈ సి వరదరాజులు,టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్,చెన్నయ్య,గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఆర్జీఎం విద్యార్థి ఎంపిక



**పాణ్యం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ విద్యార్థి జి వేణు సౌత్ జోన్ జాతీయ యూనివర్సిటీ ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కుప్పం యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ జాతీయ యూనివర్సిటీ ఫుట్బాల్ పోటీలలో ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్లో చెన్నైలోని అలగప్ప యూనివర్సిటీలో జరిగే జాతీయ క్రీడల్లో విద్యార్థి పాల్గొంటారన్నారు. జేఎన్టీయూఏ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి జోజిరెడ్డి, కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి రాముడు, ఎండి శివరాం విద్యార్థిని అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల పిడి వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సస్యరక్షణకు చర్యలు చేపట్టాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** పంటలకు చీడపీడలు ఆశించకుండా రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టి మంచి దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలో శకునాల బ్రాహ్మణపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు కంది పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పంటల్లో వచ్చే వైరస్ వ్యాప్తి నివారణకు జిగురు అట్టలను హెక్టారుకు 12 నుండి 15 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని నివారణకు థయోమిథక్సిమ్ 2గ్రాములు ఏసిపేటు 2.5గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు రైతు సేవ కేంద్ర సిబ్బంది వై నాగేష్ ఎస్ మోహన్ బాబు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులు, బ్రిడ్జిలపై నిఘా ఉంచండి

### దెబ్బతిన్న బ్రిడ్జిల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయండి

**హొలగుంద, మేజర్ న్యూస్..** హాలహర్వి మండలంలో దెబ్బతిన్న జాతీయ రహదారులు, బ్రిడ్జిల వద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులు కు ఆర్డీవో భరత్ నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని జాతీయ రహదారి ఎల్ ఎల్ సి కెనాల్ పై ఉన్న బ్రిడ్జిలను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో ఉన్నందున అలాగే బ్రిడ్జిలు కూడా నిర్మాణం పూర్తి కాకపోవడంతో వాహన దారులు ప్రమాదాలకు గురి అవుతారని కావున ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని తుఫాను ప్రభావం ఉన్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ నజీమా భాను,డిటి.లక్ష్మీ,వీఆర్వో లు లింగప్ప,రాఘవేంద్ర స్వామి లు పాల్గొన్నారు.



హాలహర్వి లో రోడ్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ భరత్ నాయక్

## రేపటి నుంచి రెండ్రోజులపాటు శిక్షణ కార్యక్రమం

### బండి ఆత్మకూరు ఎంపిడిఓ దస్తగిరి



మాట్లాడుతున్న ఎంపిడిఓ దస్తగిరి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** రేపటి నుంచి రెండు రోజుల పాటు అన్ని గ్రామాల ఉప సర్పంచ్లు లతో పాటు గ్రామానికి ఇద్దరు చొప్పున వార్డ్ మెంబర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో దస్తగిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల నిర్వహణ,పారిశుధ్యం వ్యర్థాల నిర్వహణ,తాగు నీటి సరఫరా, పంచాయతీ రాజ్ చట్టం తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు తదితర అంశాలపై శిక్షణ కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లతోపాటు ఇద్దరు వార్డు మెంబర్లు శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో దస్తగిరి కోరారు.

సూర్య

గురువారం | 17 అక్టోబరు 2024

## ప్రభుత్వ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేదాం -ఎంపిపి బొంతల మునెప్ప



**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామములో బుదవారం పల్లె పండుగ కార్యక్రమము ద్వారా పలు అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ మల్లెపోగు మాదక్క ఆధ్వర్యములో భూమి పూజ చేశారు.కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు 23న గుర్తిన పలు అభివృద్ధి పనులకు నేడు పల్లె పండుగ కార్యక్రమము ద్వారా భూమి పూజ చేశారు. పోలకల్ గ్రామములో 40 లక్షలతో సిసి రోడ్లు, 13.60 లక్షలతో ఆరు మినీ గోకులం షెడ్లకు నిధులు కేటాయించారు. అందులో భాగంగా నేడు గ్రామంలో పలు కాలనీలలో గ్రామ సర్పంచ్ మాదక్క మండల ఎంపిపి బొంతల మునెప్ప,టీడిపి నాయకుల చే గ్రామ పంచాయితీ సెక్రటరీ సునీల్ రాణి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాదక్క మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించారు. గ్రామాలకు కేటాయించిన నిధులను సంబంధిత అధికారుల అధీనంలో గుర్తించిన పనులను మొదలు పెట్టి త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసి. రంగస్వామి, ఉపాధి హామీ పథకం ఏపిఓ.రామన్న, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, టీడిపి నాయకులు మాజి జడ్పిటీసి చంద్రశేఖర్,అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరులో మూతపడిన హౌసింగ్ కార్యాలయం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక హౌసింగ్ కార్యాలయం సిబ్బంది సరియైన వేళకు కార్యాలయానికి రాకపోవడంతోఎప్పుడు ఏసమయంలో కార్యాలయం తలుపులు తెరుచు కుంటుందోనని తమకు తెలియడం లేదని వివిధ గ్రామాల నుండి కార్యాలయానికి వచ్చేలబ్ధి దారు లు అక్కడ నుండి వెనుతిరుగు పోతున్నామని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. అంతే కాకుండా హౌసింగ్ బిల్లులు విషయం గురించి తెలుసు కుందామన్న ఇక్కడ ఏఅధికారిలేక పోలేదనివారు తెలిపారు. అలాగే హౌసింగ్ మండల ఎఇ కూడా ఎవరో మాకు తెలియడం లేదని. వర్క ఇన్స్పెక్టర్ల ఏ సమయము నందు కార్యాలయంలో ఉంటారో మాకు తెలియడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ఇప్పటికైనా హౌసింగ్ అధికారులు స్పందించి. మండల హౌసింగ్ కార్యాలయం తలుపులు తెరిచికొని విధంగా చూడాలని. సిబ్బంది కూడా కార్యాలయంలో ఉండేలా చూడాలని పలువురు లబ్ధిదారులు హౌసింగ్ అధికారులను కోరారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాలలో అంటువ్యాదులు ప్రభలకుండా ముందుజాగ్రత్త చర్యగా పారిశుధ్యపనులు చేపడుతున్నట్లు ఈవోఆర్డీ, గంజహళ్లి, బైలుప్పల గ్రామాల పంచాయతీ కార్యదర్శి వెం కటేశ్వర్లు అన్నారు. మండలంలో ఇప్పటి వరకు ఐదు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో గ్రామాలలో పారిశుధ్యపనులు చేపడుతున్నామన్నారు. అందులో బాగంగా గత రెండు రోజుల నుంచి బైలుప్పల, గంజహళ్లి గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు.డెంగ్యూ,మలేరియ,తదితర అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందులకు గాను ముందుజాగ్రత్త చర్యలో బాగంగా మురికి కాలువలను శుభ్రం చేయడం, గ్రామంలో ఉన్న చెత్త దిబ్బలను తొలగించడం అందులోని చెత్తను గ్రామ శివార్లకు తరలిం చడం, బ్లీచింగ్ పౌండర్ ఏదుల్లో, మురికి కాలుల్లో చల్లడం దోమలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.




బైలుప్పల లో ఎక్స్ కవేటర్ తో పారిశుద్ధ్యపనులు చేపడుతున్న దృశ్యం

గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నామని, గ్రామం లో ఏదైన సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి – టీడీపీ నాయకులు



సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహిస్తున్న సర్పంచ్ పద్మిని, టీడీపీ నాయకులు , అధికారులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పల్లె పండుగ గ్రామాల అభివృద్ధికి మహర్దశగా మారిందని గ్రామ టీడీపీ నాయకులు లింగూట్ల వెంకటనాయుడు, జి. క్రిష్ణా రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మినిలు అన్నారు. బుధవారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా బి.సి కాలనీలో సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడ్డాయని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ప్రజా సమస్యలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయితీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ పంచాయితీలపై ప్రత్యేక దృష్టి పెట్టి 15వ ఫైనాన్స్ ద్వార గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేయడం జరిగిందని రాష్టాభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పార్టీలకతీతంగా నిధులు గ్రామ పంచాయితీలకు ఇవ్వడం జరిగిందని పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమం పండుగ వాతావరణం నిర్వహించి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మిని, టీడీపీ నాయకులు లింగూట్ల వెంకట నాయుడు, జి. క్రిష్ణా రెడ్డి, ఎండూరి గోపాల్ నాయుడు, ఎండూరి మోహన్, రమణయ్య, వరప్రసాద్, ఇ.ఒ.పి.ఆర్డీ సులోచన, సర్వేయర్ కార్తిక్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు టీడీపీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణం ప్రారంభం

**అవుకుమేజర్,న్యూస్ః**

మండల కేంద్రమైన అవుకులో ప్రభుత్వం లైసెన్సు ద్వార చెన్నంపల్లె గ్రామానికి చెందిన మారం భాస్కర్ రెడ్డికి మద్యం షాపును లక్కీ డ్రాలో మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన మద్యం దుకాణాన్ని బుధవారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఐ.వి ఉగ్రసేనా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మద్యం విధానంలో ఎన్నో లోపభూయిష్టంగా ఉన్నాయని నాసిరకమైన మద్యాన్ని సరఫరా చేయడం ద్వార ప్రజల ప్రాణాలను బలిగొనడం జరిగిందని అన్నారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ఒక పద్దతిలో పరిశీలించి మద్యం విధానాన్ని తయారు చేసి మంచిరకమైన బ్రాండ్‌ల మద్యాన్ని ప్రాణాపాయం లేని వాటిని అమ్మకానికి పెట్టడం జరిగిందని అంతేకాకుండా గత ప్రభుత్వంతో పోలిస్తే ధరలు కూడా తగ్గించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, పలువురు చెన్నంపల్లె గ్రామ ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా జాతర వేడుకలు జరుపుకోవాలి



కోలాటం క్రీడను ప్రారంభిస్తున్న సీఐ గంగాధర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రజలు గ్రామాలలో కులమతాలకు అతీతంగా జాతరలు, వేడుకలు జరుపుకోవాలని గోనెగండ్ల సీఐ గంగాధర్ అన్నారు. బుధవారం తిప్పనూరు గ్రామంలో పెద్దమ్మతల్లి, నూతన ధ్వజస్థంభం ప్రతిష్ట, బాపనమ్మ నూతన గుడి మరియూ విగ్రహప్రతిష్ట కార్యక్రమం ఘనంగా గ్రామ ప్రజలు భక్తులు జరుపుకున్నారు. నూతన దేవాలయాలలో సీఐ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటలాను క్రీడను సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ క్రీడలను గురించి వివరించారు. గ్రామాలలోని ప్రజలు వేడుకలను, ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా గొడవలకు దూరంగా ఉండి ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు. ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్కేటింగ్ పోటీల్లో మేటిగా నిలివాలి



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్కేటింగ్ పోటీలల్లో కర్నూలు జిల్లా జట్టు క్రీడాకారులు ప్రతిభ కనబరచాలని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. బుధవారం నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్కూల్ గేమ్స్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోలర్ స్కేటింగ్ ఉపాధ్యక్షుడు సునిల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి పునితచౌదరి, కోశాధికారి అబూబాకర్ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలను మార్చకపోతే ఉద్యమిస్తాం..

**సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ**




**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** బడులు, గుడుల దగ్గర మద్యం షాపులు వద్దు అని, అలా చేస్తే సిపిఐ తరపున ఉద్యమిస్తామి మండల సిపిఐ కార్యదర్శి టి.కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం టి.కృష్ణ ఒక ప్రకటనలో మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను బడి, గుడుల దగ్గర్లో అనుమతి ఇస్తే ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని, ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టించుకోకపోతే సిపిఐ పార్టీ తరపున ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా టెండర్లు వేసిన వారికి ఇష్టం వచ్చినట్లు మద్యం దుకాణాలను గుడులు, బడుల దగ్గర మజీద్‌ల దగ్గర అనుమతులు ఇస్తే చూస్తూ ఊరుకునేదేలేదని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాలలో మద్యం షాపులు ఏర్పాటు చేసి టెండర్‌దారులు నిబంధనలను ఉల్లంఘించారన్నారు. మండల పరిధిలో మూడు మద్యం దుకాణాలు ఎక్కడైనా గుడులు, బడుల దగ్గర ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని ఎక్సైజ్ అధికారులు ముందస్తు జాగ్రత్తలో భాగంగా చర్యలు తీసుకోవాలని, అన్ని వసతులు ఉన్న ప్రాంతంలో మాత్రమే అనుమతి ఇవ్వాలని కోరారు.

## పల్లె పండగతోనే పల్లెలు, గ్రామాలు అభివృద్ధి

**అభివృద్ధి పనులకు భూమి పూజ..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు పేర్కొన్నారు. బుధవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని హనుమాపురం.గంగుల పాడు. పెద్దకడుబూరు గ్రామాలలో పల్లె పండగ.. గ్రామ పంచాయతీ వారోత్సవాలు భాగంగా అనేక గ్రామాల్లోవారుభూమిపూజలుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున పల్లె పండగ కార్యక్రమంతో అనేక గ్రామాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం చేయలేని పనులు తమ ప్రభుత్వము అధికారంలోకి రావడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు కూడా అమలు పరుస్తున్న ఘనత టిడిపి కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వములో అనేక గ్రామాలలో తాగునీరు.మురుగు కాలువలు నిర్మాణం. సిమెంటు రోడ్లు వేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ. జయరాముడు ఎపిఓ ఖాదర్ బాషా. వెలుగు ఎపిఎం శ్రీని వాసులు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు. టిడిపి నాయకులు హనుమాపురం బి పి. ఈ రన్నపుగ్గాలరంగన్న. రాజు.మాలరామాంజిని. మల్లికార్జున. మీసేవా అంజినయ్య. బోగ్గుల నరసన్న. బోగ్గుల తిక్కన్న తలారిఅంజి. రామన్న ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య బైఠాయింపు


భర్త ఇంటి ముందు పిల్లలతో బైఠాయించిన భార్య

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో భర్త ఇంటి ముందు భార్య బైఠాయించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామంలో నివాసం ఉంటున్నా సురేష్ కు ఎమ్మిగనూరుకు చెందిన రాజేశ్వరి అనే మహిళతో ఎనిమిది సంవత్సరాల క్రితం పెద్దలు వివాహం చేశారు. వివాహం జరిగి రెండు సంవత్సరాల పాటు సజావుగా సాగిన వీరి సంసారంలో ముగ్గురు పిల్లలు సంతానం కలిగింది. ఇంతలో ఏం జరిగిందో కానీ భార్య పిల్లల్ని పట్టించుకోవడం పూర్తిగా మానేసాడు. నిత్యం మద్యం తాగొచ్చి,తనని వేధిస్తున్నాడని కనీసం తన పిల్లలను కూడా పట్టించుకోవడంలేదని భార్య రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. కొన్ని రోజుల క్రితం మహిళ సంఘం నాయకులు జోక్యం చేసుకొని ఇద్దరికీ సర్ది చెప్పిన రెండు రోజులు బాగుండి మరల భార్య పిల్లల్ని పట్టించుకోవడంలేదన్నారు. దీంతో తనకు, పిల్లలకు బతికేందుకు ఏదైనా ఒక దారి చూపించాలని తనకు న్యాయం చేయాలని భార్య రాజేశ్వరి డిమాండ్ చేసింది.

# వైద్య రంగ పురోగతిలో అనస్థీషియా వైద్యులు కీలకం..డాక్టర్ రవి కృష్ణ

**ప్రపంచ అనస్థీషియా దినోత్సవం సందర్భంగా ప్రజా అవగాహన కరపత్రాల విడుదల**


అనస్థీషియా పై ప్రజా అవగాహన కరపత్రాలు విడుదల చేస్తున్న నంద్యాల అనస్థీషియా వైద్యులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** అక్టోబర్ 16 ప్రపంచ అనస్థీషియా దినోత్సవం సందర్భంగా భారత జాతీయ అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక అనస్థీషియా వైద్యుల సంఘం కార్యాలయంలో శస్త్ర చికిత్సలలో, అత్యవసర చికిత్స వార్డులలో అనస్థీషియా వైద్యుల పాత్ర గురించి అవగాహన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాతీయ అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల శాఖ అధ్యక్షులు మరియు ఐఎమ్ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అనస్థీషియా వైద్యుల సంఘం రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ నాగరాజా రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ శేష ఫణి, కోశాధికారి డాక్టర్ మహబూబ్ బాషా, సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగరాజు పాల్గొని ప్రసంగించారు. 1846లో అక్టోబర్ 16వ తేదీన అమెరికాలోని మాసాచుసెట్స్ నగరంలో మార్టన్ మహాశయుడు ఈథర్ ఉపయోగించి దంత శస్త్ర చికిత్సను నొప్పి తెలియకుండ చేసిన రోజును ప్రపంచ ఆనస్తీషియా దినోత్సవం గా నిర్వహిస్తున్నారని తెలిపారు. అనస్థీషియా రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు శస్త్ర చికిత్స ల పరిధిని విస్తృతం కావడానికి, వినూత్న శస్త్ర చికిత్సల ప్రక్రియలకు నాంది పలికింది అన్నారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు మెదడు, గుండె, లివర్, కిడ్నీలకు చేయడానికి అనస్థీషియా రంగంలో వచ్చిన నూతన పరికరాలు,రోగి స్థితి గతులను నిరంతరం గమనించే పరికరాలు ఎంతో ఉపయోగకరంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు మల్లీశ్వరి,మాధవి, రేచెల్, ప్రియదర్శిని, నియాజ్ పాల్గొన్నారు.

# ప్రతి జాబ్‌కార్డుకు పనిదినాలు కల్పించాలి


సామాజిక తనిఖీలో పాల్గొన్న పి.డి, ఎపిడిలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** మండల కేంద్రమైన దొర్నిపాడు వెలుగు కార్యాలయం నందు బుధవారం ఎంపిపి అమర్నాథ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో చేపట్టిన పనుల సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి.డి జనార్ధన్‌రావు, ఎంపిడిఒ కె. సావిత్రి, ఎపిడి సాంబశివరావు, భాస్కర్ నాయుడు, అన్వరా బేగంలు ముఖ్య అతిధులుగా పాల్గొని మండలంలోని గ్రామాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో చేపట్టిన పనుల యొక్క రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఏఏ పనులు చేయాలో వాటన్నింటిని ముందుగానే ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపించి అనుమతులు పొందామని వారు తెలిపారు. ఉపాధి పనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తమ పనిదినాలను పూర్తి చేసుకునే విధంగా పనులు కల్పించాలని సూచించారు. అనంతరం గ్రామాలలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధుల పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో గతంలో పనిచేసిన వాలంటీర్లు నుండి 20,766రూపాయలు రికవరీ చేసినట్లు సిబ్బంది ద్వార 9,700 రూపాయలు రికవరి చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్నాథ రెడ్డి, ఎంపిడిఒ కె. పావిత్రి, పి.డి జనార్ధన్ రావు, ఎపిఎం భాస్కర్‌నాయుడు, ఎపిడిలు సాంబశివరావు, అన్వరాబేగం, డి.బి.సిలు బాలాజి నాయక్, సీబా రాణి, క్వాలిటీ కంట్రోల్ టీమ్ సురేంద్ర కుమార్, ఎపిఒ గంగన్న, సి.సి సోమశేఖర్ అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, అన్ని గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూ.45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్‌:** మండలంలోని కొండుపల్లె, ఆర్. పాంపల్లె, ఇంజెడు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ. 45లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేసినట్లు ఎంపిడివొ ఉమామహేశ్వరరావు తెలిపారు. పాంపల్లి గ్రామంలో 2 సీసీ రోడ్లు, కొండపల్లి గ్రామంలో 2, ఇంజెడు గ్రామంలో 3 రోడ్లు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. పాంపల్లి సర్పంచ్ చాబోలు లక్ష్మీదేవి, ఎంపీటీసీ శివమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెమాను రామ్ గోపాల్ రెడ్డి, కొండపల్లి గ్రామంలో సర్పంచ్ ఇరిగెల లక్ష్మి , పద్మజ, ఇంజెడు గ్రామంలో సర్పంచ్ జైనాబీ, తేదేపా మండల నాయకులు మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పంచాయితీరాజ్ ఎ.ఈ వెంకటయ్య, ఎ.పి.ఒ రవిప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న నాయకులు

# పెద్ద కొప్పెర్లలో పల్లె పండుగ కార్యక్రమం


సిసి రోడ్డు భూమి పూజ చేస్తున్న దృశ్యం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**

మండలంలోని పెద్దకొప్పెర్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపీడీవో వర ప్రసాదరావు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో సిసి రోడ్లు సరిగ్గా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొని రావడంతో అక్కడ సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రజల సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాలు కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం


అభివృద్ధి పనులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో సర్పంచ్ మేకల భాగ్యమ్మ రాయపాటి గోవిందు ఆధ్వర్యంలో పల్లె పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా గ్రామంలో నూతన సిమెంట్ రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీఓ విమలమ్మ, పంచాయతీరాజ్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్, బండ్లమూరి వెంకటేశ్వరరావు, ఆఫీస్ పూసల కృష్ణం వెంకటేశ్వర్ రెడ్డి, జనసేన రాముఅధికారులు పాల్గొన్నారు.

# సుంకేసుల డ్యాం పరిశీలించిన తహశీల్దార్



**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన వాయు గుండంగా మారటంతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణ విపత్తుల నిర్వ హణ శాఖ ఆదేశాల మేరకు నదీతీర ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసేందుకు ముందస్తు హెచ్చరికలు జారీచేశారు. అందులో భాగంగా బుదవారం సి.బెలగల్ మండల తహశీల్దార్ టి.శ్రీనివాస రెడ్డి నదీతీర ప్రాంతాలను సందర్శించి అనంతరం సుంకేసుల డ్యాం కు వచ్చే ఇన్ ఫ్లో వాటర్ గురించి తెలుసున్నారు. ఆయన రెవిన్యూ సిబ్బందితో కలిసి సందర్శించారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గతరెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. బుధవారం ఆమె మాట్లడుతూ గురు, శుక్రవారంలలో కూడా వర్షాలు కురుస్తున్నట్లు వాతారణ శాఖ తెలుపుతుండటంతో గోనెగండ్ల మండలంలోని 20 పంచాయతీగ్రామాలలో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాత మట్టి మిద్దెలలో ఉండేవారు రాత్రి పూట సురక్షితమైన ప్రాంతాంలో నిద్రించాలని కోరారు. అత్యవసరమైతే అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# వర్షాకాలంలో విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండండి

**విద్యుత్ ఏఈ నాగేశ్వరరెడ్డి**



**డోన్, మేజర్‌న్యూస్‌:** ప్రస్తుతం ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వర్షాల కారణంగా తడిసిన విద్యుత్ స్తంభాలను, ఇంట్లో ఉన్న విద్యుత్‌బోర్డులను తడి చేతులతో కాకుండా పొడి చేతులతో తాకాలన్నారు. అలాగే బట్టలు ఆరేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, చిన్నపిల్లలు విద్యుత్ వస్తువులకు దూరంగా ఉంచాలని ఆయన సూచించారు. విద్యుత్‌లో ఏమైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి గాని, ఏఈకి గాని మరియు 1912 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## అధిక వర్షాలలో మొక్కజొన్న పంటలో

# తీసుకోవాలసిన జాగ్రత్తలు


వేముగోడులో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న ఏడీఏ, ఏవో

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేముగోడు గ్రామాంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, ఉల్లి, తదితర పంటలను పరిశీలించారు. అనం తరం వారు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల చీడపీడలు ఎక్కువై పంట దిగుబడి తగ్గుతుందన్నారు. అలాగే మొక్కజొన్న పంటలో వర్షం ఎక్కువైనప్పుడు పొలంలోని నిలిచిన నీటిని వెంటనే బయటకు పంపివేయాలని, వర్షం తగ్గిన తరువాత ఎకరంకు 50 కేజిల యూరియా మరియూ 20 కేజిల పోటాష్ ఎరువుగా వేయాలన్నారు. కాండం తొలుచు పురుగు.ఆకు ఎండుతెగులు రాకుండా చూసుకోవాలని కోరారు.

**కోతదశలో ఉన్న పంటలలోతీసుకోవాలసిన జాగ్రత్తలు :** వెంటనే కోత చేపట్టాలి. తడిసిన కండెలను గచ్చు పై పలచగా పేర్చి ఎండలో బాగా అరబెట్టాలన్నారు. 5శాతం ఉప్పును తడిచిన కండెల పైన పలుచగా చల్లి కింద మీద బాగా కలపడం వల్ల మొలకలు రావని తెలిపారు.

# ట్రాన్స్‌జెండర్ సమస్యలను పరిష్కరిస్తాం

## – కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సమాజంలో పురుషులు, స్త్రీలతో పాటు ట్రాన్స్‌జెండర్లకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ట్రాన్స్‌జెండర్ల అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లు మెరుగైన జీవితాన్ని అవలంభించేందుకు పురుషులు, స్త్రీలతో సమాన అవకాశాలు కల్పిస్తూ ఉపాధి మార్గాలు చూపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 240మంది పెన్షన్ పొందుతున్నట్లు, వైద్యశాఖ నివేదికల్లో 690 మంది ఉన్నట్లు, ఎన్‌జీఓ సంస్థలు వెయ్యి మంది ఉన్నట్లు రకరకాల గణాంకాలు చెబుతున్నారని నిజమైన ట్రాన్స్‌జెండర్ల జాబితాను సమర్పించాలని సంబంధిత ఎన్‌జిఓ సంస్థలను కలెక్టర్ సూచించారు. ట్రాన్స్‌జెండ్లు ఏ ఏరియాలో ఉన్నారు ఎంతమందికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డులు ఉన్నాయి ప్రస్తుతం వారు చేస్తున్న పనులు, వారితో పాటు జీవిస్తున్న వ్యక్తులు తదితర వివరాలను వారం రోజుల్లో ఇవ్వాలని సంబంధిత అధికారులు, ఎన్‌జిఓ సంస్థలను కలెక్టర్ ఆదేశించారు. భారత ప్రభుత్వం జారీ చేసిన ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ చట్టాన్ని 2019లో జారీ చేసిన చట్టం మేరకు భిక్షాటన, అసభ్య ప్రవర్తన, వ్యభిచారం మూడు అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తరపున లబ్ధి చేకూర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో ట్రాన్స్‌జెండర్లను వేరుచేసి మనోభావాలు దెబ్బతీయడం ఉద్దేశం కాదని మీ




ట్రాన్స్‌జెండర్ అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

అభ్యున్నతికి వికలాంగుల శాఖ పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. నంబంధనల మేరకు ట్రాన్స్‌జెండర్లకు మెరుగైన జీవితాన్ని అవలంభించేందుకు ప్రభుత్వం తరపున భరోసా కల్పిస్తామన్నారు. జిల్లాలో 42మంది హెచ్‌ఐవి పేషెంట్లు ఉన్నారని ట్రాన్స్‌జెండర్లు కూడా తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అందరికి రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, ఓటర్‌కార్డులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పెన్షన్ పొందుతున్న 240మంది ట్రాన్స్‌జెండర్లను 24స్వయం సంఘాలు 15రోజులలో ఏర్పాటు చేఇ విధివిధానాలపై అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ పిడి, మెప్మా పీడీలను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల అప్‌డేట్ అయిన నేపథ్యంలో మెడికల్ బోర్డు ఏర్పాటుకు మూడు రోజుల్లో ఫైల్‌ను తయారు చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో హౌసింగ్ స్కీం కింద కేటాయించిన 70మంది ఐడి వివరాలను తీసుకుని విచారిస్తామన్నారు. ట్రాన్స్‌జెండర్లు అందరికీ గృహాలు కేటాయిస్తామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3.50లక్షల నుంచి రూ.4లక్షల వరకు ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈసమావేశంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి ఫాతిమా, డీఆర్‌డీఏ పిడి శ్రీధర్‌రెడ్డి, అడిషనల్ డిఎంహెచ్‌ఓ శారదాబాయి, సివిల్ సప్లై అధికారి వెంకట్రాముడు, లీడ్ జిల్లా మేనేజర్ రవీంద్రకుమార్, మైనారిటీ కార్పొరేషన్ ఈడి సబిహా పర్వీన్, ఎంప్లాయ్‌మెంట్ అధికారి సోమశివారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# పొలాల రస్తా అడ్డంకులు తొలగించిన గ్రామస్తులు

## సంబంధిత అధికారులతో చర్చించి రస్తాకు శాశ్వత పరిష్కారం: ఎస్ఐ

**సూర్య ఎఫెక్ట్**

**చాగలమర్రి, మేజర్‌న్యూస్:** పొలాలకు వెళ్లే రాస్తాలో చెరువును తలపించే విధంగా మురికి నీరు, డి వనిపెంట చెరువు నీరు ప్రవహిస్తూ చెరువులు తలపించే విధంగా, ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల పారుతుండడంతో గ్రామస్తులందరూ ఏకమై ఒకరు వేసిన అడ్డుకట్టను తొలగించారు. శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారంతో చర్చించి చాగలమర్రి ఎస్ఐ రమేష్‌రెడ్డి చోరవతో మండలంలోని డి.కొత్తపల్లె గ్రామంలో గత కొన్ని నెలలుగా తిష్ట వేసిన రహదారిపై నిలిచి ఉన్న వంక నీటి సమస్యకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యపై ఈ నెల 6వ తేది ఆదివారం "పొలాల రాస్తా కల్పించి ఆదుకోండి" అనే సూర్యదినపత్రికలో ప్రచురితమైన వార్తకు విశేష స్పందన లభించింది. మండలంలోని డి.వనిపెంట పంచాయితీకి మజరా గ్రామమైన డి.కొత్తపల్లె గ్రామంలో రైతులు, కూలీలు పోలాలకు వెళ్ళే మఠం, చింతల, హిందూ, ముస్లీం శ్మశానవాటికలకు వెళ్లే రహదారిలో పూర్వకాలం నుండి డి.వనిపెంట చెరువు క్రింది భాగంలో ఉన్న వరిమళ్ల నుండి వచ్చే వృథా నీరు, ఆ గ్రామంలోని డ్రైనేజి ద్వారా వచ్చె మురికి నీరు డి.కొత్తపల్లె గ్రామంలోని ఊర వంక మార్గం నుండి వెళ్ళి



గ్రామస్తులు అడ్డుకట్టను తెంపడంతో దిగువకు పారిపోతున్న వంకనీరు

సమీపంలోని భవనాశి వాగులో కలుస్తున్నాయి. అయితే ఇటీవల టిడిపికి చెందిన ఒక వ్యక్తి వాగుకు సంబంధించి పోలాన్ని ఆక్రమించి సాగు చేయడంతో వంక నీళ్ళు పారకుండా అడ్డుకట్ట వేయడంతో కొన్ని నెలలుగా ఆ నీరు నిలిచి పోయి. గ్రామ ప్రజలు రోగాల బారిన పడగా, ఒకరు పాము కాటుకు గురయ్యారు. ఈ సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని వారు వాపోతున్నారు. అయితే ఇటీవల 10 రోజల నుండి భారీగా వర్షాలు కురుస్తుండటంతో ఈ వంక నీళ్ళు అధికమయ్యి గ్రామంలోని దస్తగిరి స్వామి దర్గా వరకు వచ్చి చేరాయి. దీంతో ఆందోళన చెందిన గ్రామస్తులు సమస్యను ఎస్ఐ రమేష్రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన బుధవారం డి.కొత్తపల్లె గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించగా, అక్రమ ణకు గురైన వంక స్థలంలో ఉన్న కాలువలో నీరు వెళ్ళ కుండా అక్రమంగా వేసిన అడ్డుకట్టను గ్రామ ప్రజలు, రైతులు కలిసి తోలగింటంతో సమస్య తాత్కాలికంగా పరిష్కారం అయ్యిందని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను మైనర్ ఇరిగేషన్, రెవెన్యు శాఖ అధికారులు కలిసి పరిష్క రించాలని, వారికి సమాచారం అందించామన్నారు. వర్షాలు తగ్గు ముఖం పట్టిన వెంటనే సమస్యకు శాశ్విత పరిష్కారానికి చర్యలు. చేపడతామని ఆయన హామి ఇచ్చారు.



వంకకు అడ్డుకట్ట వేసిన పాత ఫోటో



సన్మానిస్తున్న దృశ్యం

# ఏఆర్ అడిషనల్ ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందిన ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగబాబును ఆత్మీయ వీడ్కోలు పలికారు. కర్నూలు జిల్లాలో ఏఆర్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న జి.నాగబాబు నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి లభించింది. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ జి.నాగబాబు బెస్ట్ ఆఫీసర్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. అందుకే ఆయనను ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమాఠ్, డీఎస్పీలు శ్రీనివాస ఆచారి, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, డీసీఆర్‌బీ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఎం.ఉమాపతి అధికారులను ఆదేశించారు. ప్రజలు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, విద్యుత్ స్తంభాలు ఒరిగినా సంబంధిత సబ్‌స్టేషన్‌లో గాని, కంట్రోల్ రూమ్‌లకు గాని తెలియజేయాలన్నారు.

| కంట్రోల్ రూమ్ పేరు | ఫోన్‌నెంబర్లు |
|---|---|
| కర్నూలు జిల్లా కంట్రోల్ రూమ్ | 7382614308 |
| కర్నూలు డివిజన్ | 08518-221919 |
| ఎమ్మిగనూరు డివిజన్ | 7382787703 |
| ఆదోని డివిజన్ | 7382614098 |

# బదిలీపై వెళ్లిన అధికారులకు ఘనంగా వీడ్కోలు



నిజాముద్దీన్‌ను సత్కరిస్తున్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి పోలీసుశాఖలో విశిష్టమైన సేవలు అందించిన పలువురు అధికారులకు పదోన్నతి లభించడంతోపాటు బదిలీపై వెళ్తుండగా జిల్లా ఎస్పీ బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పోలీసుశాఖలో ఎఎఓగా సేవలు అందించిన నిజాముద్దీన్ ఎఓగా, ఆర్ఐగా పదోన్నతి పొంది ఆక్టోపర్‌కు వెళ్తున్న రామమోహన్, బదిలీపై వెళ్తున్న ఆర్ఎస్సై వీరన్నలకు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖలో సేవలు అందించి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న వారు పోలీసుశాఖకు మంచి పేరు తీసుకొని వచ్చేలా పని చేయాలని కోరారు. అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచి చేసే ఉద్యోగానికి, ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ మంజునాథ్, ఖాదర్‌వలి, కవిత, సురేష్, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

